# ప్రళయం

రామచంద్రమౌళి

రాజగోపాలనాయుడు నోట్లోని పైప్‌ను తీసి పట్టుకుని చేయిని ప్రక్కకు చాచాడు.

వెంటనే పి.ఎ పైప్‌ని అందుకుని "మహాప్రసాదం.... చిత్రం ప్రభూ అన్న పోజుపెట్టి గాడిదలా యికిలించాడు.

ప్రక్కనే నిలబడ్డ నర్సింలు ఓ బరువైన గులాబీపూల దండను అందించాడు రాజగోపాలనాయుడుకు.

నాయుడు తలెత్తగానే ఎదురుగా కీర్తిశేషురాలై నవ్వుతున్న భార్య నిలువెత్తు తైలవర్ణ చిత్రం కనిపించింది రొటీన్‌గా గులాబీ పూల దండను చిత్రానికి తగిలించాడు ఈలోగా ఫోన్ దొంగను చూచిన కుక్కలా ఎడతెరపి లేకుండా అరవడం మొదలెట్టింది

పి.ఎ గబగబా పరుగెత్తి రిసీవరెత్తి—

"...కోసం అనంతశయనంగారు ...." అన్నాడు.

నాయుడు గబగబా నడిచాడు ఫోన్ దగ్గరకు

"యస్ నాయుడూ హియర్...."

"గుడీవినింగ్ సర్....మన సినిమా ప్రింట్ పూర్తయింది. ...మీద తయారు చేయగలిగాను మీరు వెంటనే బయలుదేరివస్తే ఫస్టు ప్రింట్ ప్రీవ్యూ చూద్దాం రేపు ఉదయం సెన్సార్‌కు సబ్‌మిట్ చేద్దాం."

"యిప్పుడే చూద్దామంటావా"

"యిప్పుడు చూడమే మంచిది. అజంతా ధియేటరు ఈ పూటకు ఖాళీగావుంది మాట్లాడాను మన టెక్నీషియన్స్‌క్కూడా చెప్పాను ఆరు గంటలకు రమ్మని. కొందరు యిప్పటికే వచ్చారు కూడా యిక మీరొస్తే షో ప్రారంభిదాం...."

"ఐతే నేను కూడా వస్తాను నాదేముంది....అంతా రెడీ చేయండి"

"రైట్ సర్"

ఫోన్ పెట్టేశాడు నాయుడు పెట్టి 'మనం వెంటనే అజంతా ధియేటర్‌కు వెళ్ళాలోయ్ మన సినిమా ఫస్ట్ ప్రింట్ వ్యూ వుంది" అన్నాడు పైప్‌ను వెలిగించుకుంటూ

"మేం గూడావస్తాం డాడీ-"

నాయుడు చటుక్కున వెనుదిరిగాడు.

రాము. పుణ్య

"ఎంత సేపయింది మీరు స్కూల్ నుండొచ్చి?"

"యింతకు ముందే."

"మీరెందరుకూ యింటి దగ్గరుండండి"

"అబ్బబ్బ వస్తాండాడీ...." పుణ్య అంది గోముగా.

పుణ్య పదవక్లాసు చదువుతోంది. రాము యింటర్‌లో వున్నాడు

"ఊఁ....సరే ఐతే.... రెడీ కండి ఐదు నిముషాల్లో."

నాయుడు మెట్లుదిగి విశాలమైన హాల్లోకి నడిచాడు. పిల్లలు గంతులు వేస్తున్న కుందేళ్ళలా తుర్రుమన్నారు గదుల్లోకి.

పది నిముషాల తర్వాత రాజగోపాల నాయుడు ప్లిమత్ కారు పూలపడవలా మెత్తగా బయలుదేరింది. పిల్లలు వెనుక సీట్లో స్వర్గాన్ని చూడబోతున్న రాక్షసుల్లా అత్యంతానందంగా కూర్చున్నారు

నాయుడు తలలో తను నిర్మించిన సినిమా సెన్సార్‌లో ఎలా నెగుకొస్తుందో, ఏ సర్టిఫికేట్ దొరుకుతుందో—ఎంత కలక్షన్స్ వసూలు చేస్తుందో, ఏ డిస్ట్రిబ్యూటర్‌కిస్తే బాగుంటుందో ..లాంటి ఆలోచనలు సుడిగాలిలో కాగితం ముక్కల్లా తేలిపోతున్నాయి

పావుగంటలో కారు అజంతా ధియేటర్ చేరింది

దర్శకుడు. టెక్నీషియన్స్ పెంపుడు కుక్కలా పరుగెత్తుకొచ్చారు దగ్గరకు పెదవులపై అతికించుకున్న నవ్వులో

"రేపు సెన్సార్‌కు సబ్‌మిట్ చేసే మన పీడా వదులుందండీ" అంటున్నాడు దర్శకుడు.

"ఊర్కే సబ్‌మిట్ చేసే ఘనసినిమా పోయేప్పుడు ప్లేటులో షోయిచ్చేప్పుడు ఓ పాకెట్లో మీటర్లో. అరమీటర్లో ఐవస్తుంది... అందుకని

"సరే సర్"

ధియేటర్లోకి నడుస్తున్నారందరూ.

'యింతకూ పేరేది సెటిల్ చేశారు సినిమాకు?'

"తృష, స్త్రీ .... నిషా" .... యీ మూడింటినీ పిక్చరైజ్ చేయించాను. యిప్పుడు సినిమానంతా మనం చూచి ఏదో ఒకదాన్ని ఖాయం చేద్దాం"....

"రైట్—'

అందరూ సీటలో కూర్చున్నారు.

రామునూ, పుణ్యనూ సినిమా ఫోటోగ్రాఫర్ నాయుడు ముందర అతి ఆప్యాయంగా ముద్దాడుతున్నట్లు నటిస్తూ పిల్లలను తన ప్రక్కనే కూర్చోబెట్టుకున్నాడు.

హాలంతా చీకటి తెరమీదబొమ్మ పడ్డది.

ముందు "ఆమె" ఒంటిమీద చీరను విడిచి .. లంగాను వదిలేసి,... తొడలదాకా నగ్నంగా నడుస్తూ,... బాత్‌రూం దిక్కు అడుగులేస్తూ—

ఆమె నున్నని భుజాలు ...

అనాచ్ఛాదితమైన వీపు....

తొడలు ...పిక్కలు—

డిటేల్స్ పడుతున్నాయి.

ఆమె ముఖం నిండా విరహం.... తాపం....దాహం.

ఒంటిని ధనుస్సులా విరిచి ఆవులించింది.

...యింతలో అతను వచ్చి.... తలుపుకొట్టి—

ఆమె సన్నగామూల్గి.... "కమిన్" అంది.

అతను లోపలికి బాణంలా దూసుకుపోయి .

ఒకరిపై ఒకరు ... ఒకరి పెదవులపై మరొకరి అధరాలు .. పెనవేసుకుపోతూ ...సుడితిరిగిపోతూ.... యిద్దరూ కళ్ళనిండా కోరికతో కాలిపోతూ—

రాము చుట్టూ చూశాడు చీకట్లో.

యిటు ప్రక్కన చెల్లెలు పుణ్య. అటుదిక్కు ఫోటోగ్రాఫర్ శ్రీనివాసన్ ... అందరూ దీక్షగా సినిమా చూస్తున్నారు.

వెనుక తండ్రి డైరెక్టర్ అనంతశయనంతో ఏదోమాట్లాడుతున్నాడు.

రాము నరాల్లో పొంగుతున్న వేడిని అణచుకుంటూ ... తెరదిక్కు ముఖం తిప్పాడు.

పడకగది సీను పదినిముషాలు పచ్చుగా నడచి నడచి—

**రాముచ్చి కార్లో కూర్చున్నాడు. పుణ్యాకూడా నిశ్శబ్దంగావచ్చి వెనక సీట్లో కూర్చుంది. ఒకరి ముఖం ఒకరు చూసుకోవాలంటే మహాభయంగా, చచ్చేంత సిగ్గుగా, అసహ్యంగా వుంది. ఓ బాయ్ ఫిల్మ్‌రోల్స్‌వున్న డబ్బానుతెచ్చి డిక్కీలో పెట్టాడు...**



హీరోయిన్ పరుగెత్తుతోంది బయటికొచ్చి రైలుపట్టాలవెంట. ఆ పరుగెత్తడంలో ఎగిరెగిరిపడే వక్షోజాలు అదిరే పెదవులు—

ప్రతి ఫ్రేంలో .. ప్రతి కోణంలో - సెక్స్

సెక్స్... సెక్స్ .. సెక్స్—

పుణ్యవైపు చూశాడు మళ్ళీ-

దీక్షగా చూస్తోంది జరుగుతున్న దాన్ని. ఆమె కళ్ళనిండా సముద్రంలోలా అలజడి .. అలజడి.

సినిమా యింకా అనేక శృంగార రస ఘట్టాల్లోకి పరుగెత్తుతోంది. హీరోయిన్ తన వయసు చేసే అలరికీ, రేపే కోరికలకీ లొంగి వివక్షణను కోల్పోయి అస్తవ్యస్త పరిస్థితుల్లో తనకు తెలియకుండానే తను ఎలా పతనమైందీ సినిమాలో చూపించబడింది స్పష్టంగా.... వివరంగా. చిత్రంనిండా శృంగార క్రీడలన్నీ చూపించి— చివరకు యిలా చేయడం తప్పు అని తీర్మానిస్తాడు దర్శకుడు

రెండు గంటల సేపు రాసలీలా విలాస ముద్రలోకి మనసుని ఎగరేసుకు పోయీపోయీ తీయగా సలిపి సలిపి మెదడునిండా కోరికలను పులిమి, మంటలను రేపి, రేపి.... నరాలను ఉడికించి ఉడికించి ముగిసింది.

రాము చటుక్కున లేచి బైటకు వచ్చేశాడు లైటు వెలగానే. పుణ్య తలవంచుకుని సిగుతో నడుస్తోంది.

యూనిటంతా తమ కృషి ఎలా ప్రదర్శితమైందీ చెప్పుకుంటున్నారు ఒకరితో ఒకరు.

నాయుడూ, అనంతశయనం పిక్చర్‌తో సెన్సార్ సముద్రాన్ని ఈదే ప్రోగ్రాం గురించి చర్చిస్తున్నారు.

రామువచ్చి కార్లో కూర్చున్నాడు పుణ్య కూడా నిశ్శబ్దంగా వచ్చి వెనక సీటులో కూర్చుంది. ఒకరి ముఖం ఒకరు చూచుకోవాలంటే మహా భయంగా, చచ్చేంత సిగుగా, అసహ్యంగా వుంది.

పావుగంట గడిచింది.

ఓ బాయ్ ఫిల్మ్ రోల్స్ వున్న డబ్బాను తెచ్చి వెనుక డిక్కీలో పెట్టాడు. నాయుడు అందరికీ నమస్కారంచేసి పైప్ వెలిగించుకుంటూ కారెక్కాడు. కారు కదిలింది.

కార్లోని మనసుల నిండా మహా ప్రళయ గర్జనలు . మనుషులనడుమ భిక్కగా శ్శబ్దం.

* * *

సినిమా గనుక ఉన్నదున్నటు బయటికొస్తే ఓహ్ . యింకేముంది ...కురకావంతా ఎగబడి ఫిల్మ్ అరిగి తెగిపోయేదాకా చూచి తన అకౌంట్‌లో .. ఎన్ని అంకెలో ...

కాని ఎలా దాన్ని ఉన్నదున్నట్టు బయటికి తీసుకురావడం

సెన్సార్ బోర్డ్ లో ఎవరెవరిని పట్టుకుని. ఏమేం చేస్తే జరుగుతుందీ పని? అంతా సవ్యంగా జరగాలంటే?

ఎంతయినా... ఎలాగైనా....

ఈపని జరగాలి

"బట్ హౌ హౌ—"

తలనిండా ఆలోచనలు ఆలోచనలు ఆలోచనలు.

నిద్ర రావడంలేదు నాయుడుకు.

* * *

మంచంపై లేచి కూర్చున్నాడు. పైప్ వెలిగించుకున్నాడు.

ఎదురుగా ఫిల్మ్ డబ్బా... దాని వెనుక కనిపించని నోట్ల కట్టలు—

మళ్ళీ ఆలోచనలు

సెన్సార్ ... రిలీజ్ .. సర్టిఫికేట్..

డబ్బు డబ్బు... డబ్బు.

లేచి నిలబడి ... బయటికొచ్చి.... లాంజ్‌లో పచార్లుచేస్తూ-

మనసునిండా ఒకటే రగడ.

అకస్మాత్తుగా మేడపైన ఏదో వస్తువు క్రింద పడట్లు భళున చప్పుడైంది

ఏమై వుంటుంది—

గబగబా మెటెక్కి... రాము గది లోనే చప్పుడు.

లోపల జీరో లైటు వేసి వుంది. గాజు తలుపులో నుంచి కనబడు తోంది లోపలి భాగం

రాము మెలగా లేచి .... పుణ్య మంచం ప్రక్కన నిలబడి...ఆమె పైకి వంగి— బోర్లా పడుకునివున్న ఆమె జాకెటు హుక్స్ తీస్తున్నాడు

ఆమె ఏమీ అనడంలేదు. నిద్రలో వున్నదేమో—

ఒంటి పైనున్న దుప్పటిని తీసేశాడు. చీరను మెల్లగా పైకి జరుపుతూ—

రాము కళ్లనిండా భయం.... కోరిక... కసి

పుణ్య గోముగా వెలకిలా తిరిగింది. పైటజారిన ఆమె లేత స్తనాలు

కళ్లు మూసేఉన్నాయి....నిజంగా నిద్రపోతోందా....లేక...

ఒక అన్న... తన స్వంత చెలెలును....

నాయుడు తలలో తన సినిమా రీళ్లు.... దృశ్యాలు మహావేగంగా కదులుతున్నాయి.. ఈరోజు రాత్రే తన సినిమా చూచి....దాని తీవ్రమైన ప్రభావానికి లొంగి.... విచక్షణను కోల్పోయి

రాము పుణ్య చీరను యింకాపైకి జరుపుతూ....పిక్కలు....తొడలు...

"నో....నో నో—"

భళ్ళున తలుపులను బ్రద్దలుచేసుకుని దూసుకొచ్చి రాముని జుటు పట్టుకుని తనవైపు త్రిప్పి టపాటపా చేయి నొప్పెట్టేదాకా చెంపలు




ఫర్వాలేదు

లోకల్ ట్రయిన్ పోతోంది "ఒక్కసారా పత్రిక ఇటిస్తారా" అడిగాడు ఓ బట్టతల ఆసామీ ప్రక్క నేవున్న గళ్ళ చొక్కా అబ్బాయిని.

"లేదండీ నేను ఇక్కడే దిగి పోతున్నాను" అన్నాడు గళ్ళ చొక్కా అబ్బాయి.

"ఫర్వాలేదు నేను చివరి స్టేషన్‌లోగాని దిగను" ధైర్యం చెప్పాడు బట్టతల ఆసామీ.

-ఎ. లక్ష్మణరావు (సికింద్రాబాద్)




వాయించి మెడపట్టి గదిలో నుంచి బయటికి గెంటేసి—

° ° °

సిగరెట్టు చురుక్కుమంది సిగరెట్టు కాలుస్తూనే నిద్రపట్టేసింది. భయంకరమైన పీడకల. గుండె దడ తగింది.

నాయుడు తల నిండా ప్రళయం .. సిగు....సిగ్గు....

గబగబా క్రిందికి వురికొచ్చి వీధి లోకి చూశాడు.

చరచరా తన గదిలోకి వురికి... ఫిల్మ్ డబ్బాను బరబరా బయటికి లాక్కొచ్చి తాళంతీసి ..వచ్చినా నిలా రీళ్ళన్నింటినీ ఫర్‌ఫర్రన లాగి అగ్గి పుల్ల గీసి అంటించి—

మంట....మంట

మంట ఎపుగా, ఎర్రగా మండు తోంది అతని మనసులా

మంటముందు నాయుడు ముఖం వెలిసిపోయిన రంగు కాగితంలా వికారంగావుంది.

అతని కళ్ళు మాత్రం వెలుగులో మెరుస్తున్నాయి ✻